www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



SCAN ME

## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183



తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 183 | మంగళవారం | 29, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

- పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

భద్రాచలం,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు

మిగతా 2లో..

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

శ్రీనగర్,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం



అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి.

మిగతా 2లో..



# నమ్ముకున్న వారికే పదవులు వస్తాయి

- నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్
- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు.ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం

మిగతా 2లో..



## నూతన సిఎస్‌గా రామకృష్ణారావు

- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
- హెచ్‌ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె.రామకృష్ణా రావును నియమించింది.

మిగతా 2లో..



## బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్‌అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.

మిగతా 2లో..

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు
- మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ

శ్రీనగర్,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం



చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.

పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను.

మిగతా 2లో..



## తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా..!

- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు?
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కెసిఆర్
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్

మిగతా 2లో..



## పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

మిగతా 2లో..

## అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

- నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు




సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

మిగతా 2లో..



## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్, ఏప్రిల్28 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని



అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఢిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి.

తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## నూతన సిఎస్‌గా రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

(మొదటి పేజీ తరువాయి)

క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు.

వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ భిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## నమ్ముకున్న వారికే పదవులు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి.

ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు చేయాలి.

రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ-వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు- చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా..!

(మొదటి పేజీ తరువాయి)

చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు.

భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఒ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి.

ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది.

ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

### గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా

హైదరాబాద్ ,ఏప్రిల్28(వార్త వేదిక సూర్య): గ్రూప్-1 పై పిటిషన్ దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు చోటు-చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు




తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.




## రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించిన పూజ



**మొయినాబాద్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో సంగారెడ్డి డిస్టిక్ రుద్రారం బ్రాంచ్ శ్రీ చైతన్య కళాశాల విద్యార్థిని పూజ స్టేట్ 2 ర్యాంక్ సత్తా చాటింది. శ్రీ చైతన్య కళాశాల విద్యార్థిని కాకానగరి పూజ సత్తా చాటింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలోనే సెకండ్ ర్యాంకు సాధించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించింది. రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థినిని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కాకానగరి కృష్ణ గౌడ్, సుమలత, కూతురు పూజ ను పలువురు అభినందించారు.

## సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

**మందమర్రి, ఏప్రిల్ 28 (వార్త వేదిక సూర్య):** సింగరేణి సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు పలు సమస్యలతో బాధపడుతున్నారని, వారి సమస్యల పరిష్కారమయ్యేలా చూడాలని సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కోరారు. ఈమేరకు సోమవారం సెక్యూరిటీ సిబ్బంది పట్టణంలోని సింగరేణి ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్,



తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సభ్యుడు కే జగన్నాథ చారి, నాయకులు వేణు, జంగా శ్రీనివాస్, ఎస్ అండ్ పిసి పిట్ కార్యదర్శి కేఆర్ సంపత్, నాయకుడు కారుకూరి తిరుపతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సిహెచ్ మురళి, పిట్ కమిటీ సభ్యులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన సిఎంఓ కిరణ్ రాజ్ కుమార్

**మందమర్రి, ఏప్రిల్ 28 (వార్త వేదిక సూర్య):** సింగరేణి కార్పోరేట్ చీఫ్ మెడికల్ అధికారి (సిఎంఓ)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ రాజ్ కుమార్ సోమవారం మొట్టమొదటిసారిగా ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఆయనకు



ఏరియా జిఎం జి దేవేందర్ ఘన స్వాగతం పలికి, మొక్కను బహుకరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా స్టోర్స్ ఈ అండ్ ఎం డిజిఎం ఎస్ సురేష్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి, ఏరియా వర్క్ షాప్ డివైఎస్ఈ నరేష్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జర్నలిస్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ టీషర్ట్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజల సమస్యలను వెలుగులోకి తేచ్చేందుకు జర్నలిస్టులు ఎంతో శ్రమిస్తారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్-2025 టీషర్ట్స్, కిట్స్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. మంగళవారం శివరాంపల్లిలోని విజయానంద్ గార్డెన్‌లో జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు జర్నలిస్టులు తెలిపారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జర్నలిస్టులంతా కలిసి క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. అందరూ కలిసికట్టుగా ఉంటూ ఐక్యతను చాటుకోవాలన్నారు. జర్నలిస్టులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని వారు ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తూ నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తరగతుల ద్వారా విద్యార్థుల మంచి మార్గదర్శకత్వం అందించడం ఎంతో ముఖ్యం : క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ మహేందర్ ట్యూటరియల్ సోమవారం, 15 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ ప్రత్యేక సందర్భంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభను గుర్తించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ తరగతుల ద్వారా విద్యార్థుల మంచి మార్గదర్శకత్వం అందించడం ఎంతో ముఖ్యమని, విద్యలో ప్రతిభను ప్రోత్సహించడం సమాజం యొక్క ప్రగతికి దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించడం, అంగీకరించడం యువతకు ప్రేరణ ఇచ్చే విధంగా పనిచేస్తుంది.

ఈ కార్యక్రమం ఈ దిశగా మంచి దారి చూపుతుంది. బాబుల్ రెడ్డి నగర్ మహేందర్ ట్యూటరియల్ వారు చేస్తున్న ఈ సేవలు ప్రత్యేకమైనవి రమేష్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. మన ట్యూటరియల్ మొదటి రోజు నుండి విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోంది.




ప్రతి విద్యార్థి విజయం మా అభిలాష, ప్రతి విద్యార్థి ప్రతిభను మెరుగుపరిచే ప్రయత్నం మేము చేయ గలుగుతున్నాం. ఈ 15 సంవత్సరాలు మా పట్ల విద్యార్థుల విశ్వా సానికి, వారి కష్టసాధనకు




ఇచ్చిన ఫలితాలకు గుర్తుగా నిలుస్తుంది. మంచి మార్గదర్శకత్వం, గమ్యస్థానం చేరుకునే పథం చూపడం ద్వారా మేము విద్యార్థుల జీవితాలను మార్చే ప్రయత్నం చేస్తుంటాము.

ఈ తరగతులు వారి జీవితాలలో ఒక కొత్త దిశని సృష్టించడానికి ప్రేరణ కావాలని నేను కోరుకుంటున్నాను అని చెప్పారు మహేందర్, ఆయన సంస్థలో గతంలో సాధించిన విజయాలను పంచుకుంటూ ఇప్పటికీ ఈ ప్రయాణం కొనసాగుతుంది, ప్రతి విద్యార్థి విజయానికి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.వి.నర్సింహ్మారావు వెటర్నరీ విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతి వేడుకలు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం పశువిద్య కళాశాలలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహానాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ ముగ్గురు మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించినందున వారి సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎం.జ్ఞానప్రకాశ్ హాజరై మహానాయకుల జీవితాల నుండి పాఠాలు తీసుకుని నేటి యువతకు నైతిక మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని, త్వరలోనే ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ నోటిఫికేషన్లను భర్తీ చేసే చర్యలు చేపడతామని ఆయన ప్రకటించారు. గౌరవ అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసిం,ట్రైకార్ చైర్మన్ టి. బెల్లయ్య నాయక్ పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఖాసిం మాట్లాడుతూ పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు మూడు తరాల కాలంలో చేసిన మహత్తర సేవలను క్లుప్తంగా వివరించారు. సమాజాన్ని చైతన్యపరచడంలో, విద్య ద్వారా సమానత్వాన్ని సాధించడంలో వారి పాత్ర చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. వారి మార్గంలోనే యూనివర్సిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు నడిచి సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. టి. బెల్లయ్య నాయక్





ప్రసంగిస్తూ మహానాయకులు చూపిన మార్గం కేవలం గతానికి పరిమితం కాదని, నేటి రాజ్యాంగ ఆత్మలోనూ వారు జీవించుతూనే ఉన్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తరఫున నిరంతర ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్. రాజన్న, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జె. నరసింహ, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాన్-టీచింగ్ సిబ్బంది, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (వార్త వేదిక సూర్య):** ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ నియమితులయ్యారు. సోమవారం జిల్లాలోని శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఉప్పులేటి నరేష్ కు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా బాపయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ఏకైక సంఘమని, దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో విస్తరించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచేందుకు సంఘం కృషీ చేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో సంఘం కమిటీని నిర్మాణం చేసేందుకు కమిటీలు నియమించడం జరుగుతుందన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు నరేష్ కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తనకు పదవి బాధ్యతలను ఇచ్చిన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్ వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షుడు నేరువట్ల రాజలింగు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సంఘాన్ని జిల్లాలో మరింత పటిష్టం చేసి, దేశ రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీల ఐక్యతకు కృషీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరు మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్, కాంపెల్లి సతీష్, సీనియర్ నాయకులు రాజన్న, జిల్లా అధ్యక్షుడు నేరువట్ల రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆసంపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మంచిర్యాల జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి గౌరవం

### మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 అందుకున్న పిల్లి రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ లు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** జిల్లా జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిల్లి రవికిరణ్ (తెలంగాణ వాణి), మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం (ఉదయక్రాంతి), జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త)లు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025ను అందుకున్నారు.

ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయి. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు వీరిని అభినందించారు.




ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవం తమకు మరింత బాధ్యతను పెంచింది. ప్రజల వాస్తవ పరిస్థితులను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ అవార్డులతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు



రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు.

అదేవిధంగా సామాజిక సేవా రంగంలో పట్టణానికి చెందిన కొండ సతీష్ ను సైతం మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 పురస్కారంతో సత్కరించారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్

**మందమర్రి, ఏప్రిల్ 28 (వార్త వేదిక సూర్య):** సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం అందజేశామని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 11వ వేజ్ బోర్డు ప్రకారం పెన్షన్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు పదవ వేతన సంఘం సిఫారసుల ప్రకారమే అతి తక్కువ పెన్షన్లు చెల్లిస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం వెంటనే స్పందించి, 11వ వేజ్ బోర్డ్ ప్రకారం రిటైర్డ్ కార్మికులకు పెన్షన్లు అందజేయాలని కోరారు.

అదేవిధంగా ప్రతి రిటైర్డ్ కార్మికునికి కనీసం పెన్షన్ పది వేల రూపాయలకు తక్కువ కాకుండా కనీస పెన్షన్ అందజేసేందుకు కృషి



చేస్తున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు సింగరేణిలో మిగిలిపోయిన క్వార్టర్లను కేటాయించాలని, ఇల్లు లేని వారికి సొంతిళ్లు కల నెరవేర్చుకోవడానికి 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జక్కం రాజన్న, శనిగారపు రాజేష్, కోశాధికారి ఆసం కొమురన్న, చీఫ్ ఆర్గనైజర్ నాయిని శంకర్, సంయుక్త కార్యదర్శి పోలు సంపత్, నాయకులు ఎండి ఖలీల్, పి పీరయ్య, జెట్టి రవి, తులసి రామ్, సలహాదారులు కంబాల రాజనర్సు, తుంగపిండి శంకర్, కాల్వల లచ్చన్నలు పాల్గొన్నారు.




# రైతుకు హక్కుల భరోసా భూ భారతి

### ఆర్థిక భరోసా ధాన్యం కొనుగోలు

### జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం రైతులకు వారి హక్కుల భరోసా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో కల్పిస్తుండగా, ఆర్థిక భరోసాను ధాన్యం కొనుగోలుతో కల్పిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటికి 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 85 కేంద్రాలతో 17019.320 టన్నుల ధాన్యాన్ని 2038 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 97 లక్షల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని శుభ్రం చేసి, కొనుగోలు కేంద్రాల వద్దకు సూచించిన మార్గదర్శకాల ప్రకారం తీసుకుని రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటికీ 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, 85 కేంద్రాల్లో 17019 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు జియో ట్యాగింగ్ సైతం పూర్తి స్థాయిలో ముగించుకుని, నడుస్తున్న విషయం తెలిసిందే అని, ఈ పరిస్థితుల్లో డిసిఎంఎస్ ఈ రబీలో వుండవని గమనించాలని సూచించారు.



# సాలీడ్వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్కును పరిశీలించిన కమీషనర్ బీ.శరత్ చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ సాలీడ్వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ కొత్వాల్ గూడలో డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్టు తయారీ ప్రక్రియను కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో నుండి సేకరించిన రోజువారి చెత్తలో వచ్చిన పొడి చెత్తను రీ-సైకిల్ చేసి రీ-యూస్ చేయాలని అన్నారు. తడి చెత్తతో కంపోస్టు తయారీ చేసి మొక్కలకు సేంద్రియా ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, రాము, సిబ్బంది పాల్గొన్నారు..




# రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు ఇళ్లల్లో చోరీ

### తాళం వేసి ఉన్న ఇళ్లే టార్గెట్

### బంగారం, వెండి, నగదును ఎత్తుకెళ్లిన దొంగలు

### లబోదిబోమంటూ పోలీసులకు బాధితుల ఫిర్యాదులు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకున్న దొంగలు తమ చేతివాటాన్ని చూపించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ఇళ్లల్లోకి చోరబడి దంగతనాలకు పాల్పడ్డారు. విషయాన్ని గ్రహించిన బాధితులు లబోదిబొమంటూ రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకోని ఫిర్యాదులు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్, శాంతినగర్‌లలో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలతో పాటు, నగదును తస్కరించారన్నారు. పట్నం రమేష్ ఇంటికి తాళలు వెళ్లగా దొంగలు పడి అల్మారాలో దాచిన బంగారం ఆభరణాలను దోచుకెళ్లారన్నారు. చంద్రారెడ్డి ఇంట్లోకి చోరడి రెండు బంగారు ఉండగాళ్లు, రెండు చెవిదిద్దులు, వెండి చైన్‌లు చోరీకి గురైయ్యాయన్నారు. ఇంటికి తాళం వేసి బిక్కు రాజేష్ బంధువుల పెళ్లికి వెళ్లి వచ్చే సరికి ఇంట్లో పెట్టిన 9.5 తులాల నెక్లెస్, మంగళ సూత్రం కనిపించలేదన్నారు. అల్మారాలోని బట్టలు కింపడేసి ఉండడంతో దొంగతనం జరిగిందని గ్రహించాడు. కోమలి ఇంటికి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఒకసారి నాలుగు ఇళ్లల్లో దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రజావాణికి విశేష స్పందన లభిస్తుంది

### - రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి విశేష స్పందన లభిస్తుందని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. సోమవారం వీధిలైట్లపై ఒక ఫిర్యాదు అందిందన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజావాణిలో ఫిర్యాదులు చేయవచ్చునన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని సత్వరమే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.




# మైలర్‌దేవ్‌పల్లి బీజేపీ కార్యాలయంలో నాయకుల సమావేశం

### మైలార్ దేవుపల్లి డివిజన్‌లో బీజేపీ సంస్థాగత నిర్మాణానికి నూతన దిశ

### పదవులు కష్టపడి పనిచేసే వారికి మాత్రమే - బీజేపీ నాయకుల స్పష్టమైన సందేశం

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయంలో డివిజన్ ప్రెసిడెంట్ అడికి జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు పాపయ్య గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.

వారు మాట్లాడుతూ, డివిజన్ పదవుల కోసం ఆసక్తి చూపుతున్న ఆశావాదులు బాధ్యతతో, క్రమశిక్షణతో వ్యవహరించాలని, పార్టీ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అందరిని కలుపుకొని పనిచేసే, అందుబాటులో ఉండే వ్యక్తులకు పదవులు ఇవ్వబడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జోగి రవి, రావుల భాస్కర్, సంతు గాడ్, ఓవర్ మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నెల్లుట్ల జగన్, శ్రీకాంత్ రెడ్డి, పాండు యాదవ్, వెంకటరమణ గుప్తా, బబ్లు మన్మోహన్ రెడ్డి, అడిగే రాజు, ఎన్ను శంకర్ రెడ్డి, కె. బాబు, వినయ్ రెడ్డి, ఎడ్లకాడి రవి, మజారుద్దీన్, ప్రభుదాస్, రామారావు, శేఖర్, బండి నారోతం రెడ్డి, సచిన్ షిండే, జి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ నుండి బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవ సభకు విశేష స్పందన : ఎస్ వెంకటేష్

### పార్టీ భవిష్యత్తు కోసం ప్రతీ కార్యకర్త ఓ శక్తి

### కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యే అవ్వడం ఖాయం - మైలర్ దేవ్‌పల్లి నేతలు ధీమా

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవ మహాసభ సందర్భంగా డివిజన్ నుండి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయడాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ స్థాపననుంచి ఇప్పటివరకు నడిచిన విజయం పథంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమైనది. మైలర్ దేవ్‌పల్లి నుండి మీరు చూపించిన అంకితభావం చూసి గర్వంగా ఉంది. పేరు పేరున ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

అలాగే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని, ఆయన నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేస్తే, రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.



# మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉప ఎన్నికల అధికారిగా సుమ నళినిలు వ్యవహరించారు. 18 మంది అసోసియేషన్ సంఘం సభ్యులుండగా 15 మంది హజరైయ్యారు. అధ్యక్షునిగా రాంమోహన్‌రావు, ఉపాధ్యక్షులుగా నరహరి శాస్త్రీ, ముఖ్య కార్యదర్శిగా శ్రీనిఆవస్‌రావు, ఉపకార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా హరిహర నాథ్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా కోదండరామిరెడ్డి, శ్రీని వాస్‌రావులు ధరఖాస్తు పెట్టుకున్నారు. ఏ ఒక్క పదవికి పోటీగా ధరఖాస్తులు రాకపోవడంతో ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవంగా ఎన్నికైయింది. మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్‌ను చీఫ్ పాట్రాన్‌గా, ముఖ్య సలహాదారునిగా అందె లక్ష్మణ్‌రావులను నిర్ణయించారు.

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షులు, కోశాధికారిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.






# మేడే సమ్మెను విజయవంతం చేయాలి

### - గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** కార్మికుల సమస్యల పరిష్కారానికి కలసి కట్టుగా కార్మికులు, శ్రామికులు అన్ని వర్గాల ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ అన్నారు. మే 20 వ తేదీన జరిగే సమ్మె నోటీసు మేడే వాల్ పోస్టర్ విడుదల చేశారు. గండిపేట మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ కు మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును అందజేశారు.

అనంతరం మున్సిపల్ వర్కర్స్ తో కలిసి వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు. గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్మిక సోదరులు తరలిరావాలన్నారు. దీంతో పాటు మే నెల 20 వ తేదీన సమ్మెను నిర్వహించనున్న నేపథ్యంలో కార్మిక సోదరులు కదిలి రావాలన్నారు. కార్మికుల సమస్యను పాలకులకు తెలియజేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రమ, మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.



# ఫూలే సినిమా థియేటర్లలో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ నేత లింగంగౌడ్

**సికింద్రాబాద్ ఏప్రిల్ 28(వార్త వేదిక సూర్య):** ఎన్నో అడ్డంకులను అధిగమించిన తర్వాత భారతదేశం అంతటా కొన్ని సన్నివేశాలకు సంబంధించి బ్రాహ్మణ సంఘాల అభ్యంతరాల మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) దాదాపు 30 నిమిషాల సినిమాను తొలగించి ఫూలే సినిమాను విడుదల చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త చరిత్ర నిజంగా ప్రశంసించదగినదని వారి కాలంలో జరిగిన సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు చూపించారని దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారని అన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి ఫూలే దంపతులు చేసిన త్యాగం,సహకారం,బాలికల విద్య,అంటరాని పిల్లలకు పాఠశాలలు నెలకొల్పి భారతదేశం లోనే పుణ్య దంపతులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఓయూ జేఏసీ చైర్మన్ బండి నరేష్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు..





# ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి : సిపిఎం

**నల్లగొండ రూరల్,ఏప్రిల్ 28(వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో పల్లగుట్ట వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో మాట్లాడి పరిశీలించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. వారం రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండ పెట్టి తూర్పర పట్టినాక కూడ తరుగు పేరుతొ క్వింటలకు 2కిలాలు తీసివేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారు.

అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట నష్టపోయే అవకాశం ఉంది కావున వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మిల్లుల వద్ద 2,3 రోజులు లారీ లు అపి వెంటనే అన్లోడ్ చేయక పోవడంతో లారిలు రావడం లేదు అన్నారు, వెయిటింగ్ చార్జీలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యల మీద ఎం ఆర్ ఒ, ఆర్ డి ఓ తో ఫోన్ లో మాట్లాడితే సమస్యలను పరిష్కరిస్తామని, హామీ ఇచ్చి సివిల్ సప్లై అధికారులను పంపుతామని చెప్పారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు నెల్లికంటి నర్సింహా, పంది నరేష్, గ్రామ శాఖ నాయకులు నాతి వెంకటరమయ్య, అరూరి శంబయ్య, దేశబోయిన నర్సింహా,ఆడెపు రమేష్, ఎరుకొండ బసవయ్య,గోలి సాయి కిరణ్,పాపిరెడ్డి,మురళి, వనగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోతుకుంట ఐకేపీ కేంద్రంలో నిల్వఉన్న
# ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతన్నల ధర్నా

**వలిగొండ ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని లోతుకుంట ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సోమవారం లోతుకుంట గ్రామానికి చెందిన రైతులు నిల్వ ఉన్న దాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ భువనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ప్రారంభం చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అకాల వర్షం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రభుత్వం వెంటనే కొనుగోలను ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా మండల వ్యాప్తంగా హమాలీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని, వెంటనే హమాలీల కొరతను నివారించాలని, లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం మండల కమిటి సభ్యులు కలుకూరి రామచందర్, వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,రైతులు రాచకొండ కిష్టయ్య,శీల పాండు, తోటకూరి ఇస్తారి,రాచకొండ సత్తయ్య, సంకబుడ్డి శ్రీను, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీని విమర్శించడం సిగ్గు చేటు

**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**రామన్నపేట, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని, ఆమెను విమర్శించడం కెసిఆర్‌కు సిగ్గుచేటని భువనగిరి పార్ల మెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సంద ర్భంగా సోమవారం రామన్నపేట మండల కేంద్రంలోని సోనియా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాలా భిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రత్యేక చొరవ వల్లే రాష్ట్ర ఏర్పాటు జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఏర్పాటులో ఆరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కృషిని ఎవరు మరువకూడదని గుర్తు చేశారు.రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందన్నారు. అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు ఏమాత్రం అహంకారం తగ్గలేదని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్. మళ్ళారెడ్డి గారు ,టౌన్ ప్రెసిడెంట్. ఎండి. జిమ్మిరుద్దీన్ ,పున్న



రమేష్, గోదాసు పృథ్వీ రాజ్, వనం చంద్రశేఖర్, ఎండి. రెహన్, ఎండి.నాసర్, ఎండి.అక్రమ్,కోట, సుధాకర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వేముల కొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-1994 వ సంవత్సరం 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సరదాగా గడిపి గత స్మృతులను నెమరు వేసుకొని పూర్వము చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఉపాధ్యాయులు ఆనాడు తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు.

ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థిని విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటి విద్యార్థులలో కరువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు అయోధ్య, రామయ్య, సోమయ్య,కృష్ణారెడ్డి,ధర్మయ్య,మల్లయ్య,యాదయ్య, విద్యార్థులు అరూర్ కిషన్,బచ్చ నర్సింహా,కొత్త నర్సింహా, పొగులకొండ హరికృష్ణ,కాడిగళ్ల రమేష్,అంబటి నర్సింహా, చిలుముల శ్రీనివాస్ రెడ్డి,ఎస్ శేషు,ధర్మాచారి,చెక్క శ్రీను,అంబటి గోపాల్, బాతరాజు బలరాం,కొవ్వాకుల నర్సింహా,బోడ మార్కం



డేయ, బత్తుల గంగరాములు, అరిచెర్లపలి నర్సింహా చారి,టి మల్లేశం, కప్పల మంగమ్మ,గూడెల్లి నీరజ, శారద,రాణి,కోయిగూరి మహాలక్ష్మి, చిలుముల జ్యోతి,డి మంగమ్మ, మంజుల,జక్కల అలివేల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌కి వినతి

**రామన్నపేట, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** రామన్న పేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉపయోగపడే రెండు మంచినీటి ట్యాంకుల పైకి వెళ్లే నిచ్చెనలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో నూతన నిచ్చెనలు ఏర్పాటు చేయాలని, నీర్నేముల నుండి కొత్తగూడెం వెళ్లే దారిలో ఆసిఫ్ నహర్ కాలపై నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు వేయాలని కుమ్మరి కుంట కు రోడ్డు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి జాయింట్ కలెక్టర్ వీరా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాల భవనం వద్ద నూతన భవనం నిర్మించి లైబ్రరీని ఏర్పాటు చేయాలని కోరారు. పాత హాస్పిటల్ స్థానంలో నూతన భవనం నిర్మించి ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య, సీనియర్ నాయకులు బండ



జగన్మోహన్ రెడ్డి, నేమనంది లింగయ్య, నాగటి లక్ష్మణ్, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, ఏభూషి రవి తదితరులు పాల్గొన్నారు.


## జమ్మూకాశ్మీర్‌లో మరణించిన కుటుంబాలకు
# కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

**మోత్కూరు, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమరులైన 28 మంది కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల బిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, మండల అధ్యక్షులు చేడే ప్రవీణ్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు మోత్కూరులో ఎన్ హెచ్.ఆర్.సి. మండల శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన కుటుంబాలకు ఆత్మ శాంతి చేకూర్చాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన జమ్మూ కాశ్మీర్ ప్రదేశాన్ని చూడటానికి వచ్చిన అమాయక ప్రజలను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అమాయక ప్రజలను కాల్చి చంపిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం వెంటనే వారిపై చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. హెచ్ ఆర్. సి. ప్రతినిధులు ముక్కెర్ల సోమయ్య, రాజు, కుమార్, లక్ష్మణ్, కూరాకుల శ్రవణ్, మందుల సురేష్, గుండు శ్రీను నేత, పాలోజు శేఖరా చారి, మెంటరాజు, మహమ్మద్ జిక్కి, కూరెళ్ళ నరేష్, గంధమల్ల ప్రకాష్, వెంకన్న, ఖాసీం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




## మే 1 నుంచి 4వరకు కొండగడప"లో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాలు ధ్వజస్తంభం ప్రతిష్ట

**మోత్కూరు,ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో మే 1 నుంచి 4 తేది వరకు బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. మే 1న గురువారం ఉదయం మహాగణపతి పూజ, సాయంత్రం మృత్సం గ్రహణ అంకురార్పణ, 2 న ఉదయం గవ్యాంతపూజ మండల దేవతలకు పూజలు సాయంత్రం ఇంటి ఆడపడుచులతో బొడ్రాయికి , ధ్వజస్వంభం ప్రతిష్ట చేసి ధ్వజ స్థంభం తోపాటు శివలింగాలకు నీళ్లు పోయుట 3 న ఉదయం గవ్యాంత పూజలు , సాయంత్రం బోనాలు 4 శీతాలదేవి బొడ్రాయి పండుగ పురస్కరించుకొని దావతులు (విందు )చేసుకుంటారని గ్రామస్తులు తెలిపారు.








## ధాన్యం కొనుగోలు కేంద్రంలో
# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**రామన్నపేట, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతుల నీడ కొరకు పందిరి వేయించి మంచినీళ్లు కూడా పెట్టినారు. ఈ సందర్భంగా రామన్నపేట పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేయకుండా శుభ్రపరచిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం వెంటనే కాంట వేసి లోడు చేసి పంపాలని, కాంట పూర్తయిన వెంటనే రైతు యొక్క వివరాలను వెంటనే ట్యాబ్ నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నాయి కావున రైతులు మార్కెట్లోని ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి రామన్నపేట వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, గుత్త నరసింహారెడ్డి, ఎండి అక్రమ్, ఎండి రేహాన్, ఎండి జమీరోద్దీన్, పున్న రమేష్, పృథ్వి తదితర ప్రజాప్రతినిధులు రైతులు మహిళలు, పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి
# ఆలయానికి సిమెంట్ బెంచీలు బహుకరణ

**మోత్కూరు, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయ ఆవరణంలో భక్తుల సౌకర్యార్థం రూ..6000 విలువ గల 2 సిమెంట్ బెంచీలను మన మోత్కూరు వాట్సాప్ సభ్యులు బంధారపు శేఖర్ గౌడ్ తమ తల్లిదండ్రులు బందారపు పిచ్చమ్మ - లింగయ్య ల



జ్ఞాపకార్థం పేరిట సోమవారం నాడు ఆలయ ప్రాంగణంలో బహూకరించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రతినిధులు ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య, బయ్యని రాజు, బండెల రవి, బద్ది శెట్టి సతీష్,,మాజీ కౌన్సిలర్ కూరెళ్ళ కుమార్, తొట్ల యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక
# సహాయం అందజేసిన కెఎచ్ఆర్ ఫౌండేషన్

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామానికి చెందిన మందుల నరసింగరావు,



చాట్ల కిష్టయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జామ యాదయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లెర్ల సత్యనారాయణ మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 28/04/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 18,28,036/-**

**శ్రీ స్వామి వారికి 1220 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 61,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 95,200/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 8500/- |
| బ్రేక్ దర్శనం. | - | 91,500/- |
| వ్రతాలు | - | 1,09,600/- |
| వాహన పూజలు | - | 2,800/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 14,500/- |
| పాతగుట్ట | - | 14,730/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,69,000/- |
| యాదఋషి నిలయం | - | 54,866/- |
| సువర్ణ పుష్పార్చన | - | 45,600/- |
| శివాలయం | - | 12,000/- |
| శాశ్వత పూజలు. | - | 10,000/- |
| పుష్కరిణి | - | 650/- |
| ప్రసాదవిక్రయం | - | 8,76,670/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 11,120/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత సమావేశంను విజయవంతం చేయండి

**నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి**



**చిట్యాల రూరల్,ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
ఈనెల 29న హైదరాబాదులో నాగోలు లో జరిగే యువజన కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశం విజయం చేయాలని నకిరేకల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి సోమవారం రోజున పత్రిక పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది నకిరేకల్ నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రఘుమా రెడ్డి తెలిపారు.

## పెద్దకాపర్తిలో బెల్ట్‌షాపులు ఎత్తేయాలని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం మరియు గ్రామపంచాయతీ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మితిమీరిన బెల్ట్ షాపుల వల్ల చిన్న వయసులోనే మద్యాన్ని అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భర్తలు ఇంట్లో వస్తువులు అమ్ముకొని మరీ



మద్యం తాగుతున్నారని అన్నారు. చిన్న వయసులోనే మద్యంతో పాటు గంజాయికి అలవాటు పడి గ్రామంలో వికృతి చేష్టలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మే ఐదో తారీకు వరకు బెల్ట్ షాపులను మూసివేయాలని లేనిపక్షంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో అంతట బెల్ట్ షాపుల నిర్మాణ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. మద్యం వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని వాటి వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయని మహిళా సంఘం నాయకురాలు ఏర్పుల మల్లేశ్వరి అన్నారు. మద్యానికి అలవాటే ఏ పని చేయక సోమరిపోతులై మధ్యలోనే ఆరోగ్యం క్షీణించి మరణిస్తున్నారని బాలగోని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ఆనగంటి అలివేలు తోపాటు అన్ని మహిళా సంఘం నాయకురాలు పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

**జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న సహకారంతో**

## అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఎఎస్‌డబ్ల్యూఓ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**నల్లగొండ రూరల్,ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
స్థానిక నల్గొండ హైదరాబాదు రోడ్లో గల వివేకానంద విగ్రహం వద్ద అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ (ఎ ఎస్ డబ్ల్యూ ఓ ) వారి ఆధ్వర్యంలో ప్రారంభించిన చలివేంద్రం వద్ద ఈ రోజు పుట్ట వెంకన్న – రేణుక సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్ట వెంకన్న, సామాజిక కార్యకర్త, మానవ హక్కుల కార్యకర్త సాదిక్ పాష, బీసీ సంఘం అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో మేము అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేయడమైనది, అందులో భాగంగా సమాజానికి పలు రకాల సేవలు అందిస్తున్న తరుణంలో వివేకానంద విగ్రహం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది.
ఇక్కడ ప్రజలకు నిత్యం చల్లటి మంచినీరు అందించడంతో పాటుగా ప్రతి సోమవారం మజ్జిగ పంపిణీ కూడా చేయడం జరుగుతుంది, అయితే ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మాకు కూడా సమాజానికి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరడమైనది. అందులో భాగంగా జిల్లా



బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న మజ్జిగ పంపిణీకి తమ వంతు సహకారం అందించారు. అందుకు వారికి మా అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి మనిషి సమాజంలో జీవిస్తూ తనకు కావాల్సిన అవసరాలన్నీ తీసుకుంటున్నాడు కానీ సమాజం పట్ల ఏమాత్రం కనికరం లేకుండా మానవత్వాన్ని గుర్తించకుండా మనిషి ప్రవర్తించడం నిజంగా చాలా బాధాకరం. కావున ప్రతి ఒక్కరు కూడా సామాజిక బాధ్యతను గుర్తుతెరగాలని కోరుకుంటూ, ప్రతి ఒక్కరు తమకు ఉన్నంతలో తోచినంతగా ఎదుటివారికి సహాయం చేయాలని కోరుకుంటూ, ఈ కార్యక్రమానికి సహకరించిన నాతోటి సభ్యులు మరియు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పుట్ట వెంకన్న కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.
ఎ ఎస్ డబ్ల్యూ ఓ చేస్తున్నటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ఎ ఎస్ డబ్ల్యూ ఓ టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కంచర్ల రఘురాం రెడ్డి, దోనాల లింగారెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, అయితరాజు ప్రసాద్, చర్లపల్లి అశోక్, ఇటికాల సైదులు, దేప నవీన్ రెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, మందడి రామ్ రెడ్డి, యలిజాల శంకర్, తుమ్మలపల్లి మహేష్, బూతరాజు సైదులు, నాగేంద్ర చారి బ్రదర్స్, ఆదిమల్ల దేవేందర్, శివశంకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యకలాపాల పేరుతో ఆశాలను సభలకు తరలించొద్దు

**ప్రమాదానికి గురైన ఆశ వర్కర్‌ని పరామర్శించిన సిఐటియు నాయకులు**

**సంబంధం లేని సభలు సమావేశాలకు ఆశాలను తీసుకెళ్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి**

**ప్రమాదానికి గురై ఆశా వర్కర్ శ్రీదేవికి తీవ్ర గాయాలయ్యాయి, ఇప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారు?**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
ఆశా వర్కర్లను మంత్రులు,ఎమ్మెల్యేలు వస్తున్నారనీ ప్రభుత్వ కార్యకలాపాల పేరుతో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధంలేని సభలకు, సమావేశాలకు తీసుకువెళ్లడం ఆపాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండలో ఆటో ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన ఆశావర్కర్ శ్రీదేవి ని నల్గొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండకు వస్తున్నారనే పేరుతో చుట్టుపక్క మండలాల ఆశా వర్కర్లను ఉదయం 10 గంటలకు నల్గొండకు పిలిచారని, వారికి ఒక మజ్జిగ ప్యాకెట్ ఇచ్చి రెండు గంటల వరకు అక్కడనే ఉంచడంతో అనేక మంది అసౌకర్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కార్యక్రమానికి వచ్చిన కట్టంగూరు మండలం ఈదులూరు ఆశా వర్కర్, శ్రీదేవి ఆటోలో వస్తుండగా స్పృహ తప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయని, ఇప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మీటింగులకు వెళ్ళమని పురమాయిస్తున్న మెడికల్ ఆఫీసర్లు ఎవరి ఆదేశాలతో ఇలాంటి సభలు సమావేశాలకు పంపుతున్నారని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లిన ఆశాలకు కనీసం టి ఏ,డిఏ లు కూడా ఇవ్వడం లేదని, వెళ్ళకపోతే తీవ్రమైనటువంటి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇలానే ప్రభుత్వ కార్యకలాపాల పేరుతో ఆశలను, అంగన్వాడీలను, గ్రామపంచాయతీ కార్మికులను తరలించాలని, ఆయా సందర్భాలలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వారికి సంబంధం లేని సభలు సమావేశాలకు తీసుకెళ్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, నాయకురాలు చెరుకు జానకి, సిహెచ్ ధనలక్ష్మి, భూపతి రేణుక, శోభ, మంగమ్మ, పార్వతి రేణుక ,అనిత,రజిత తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా పూలే అంబేడ్కర్ జాతర

- **విద్యయే బలమైన ఆయుధం**
- **పోరాటాల ద్వారానే సమూలమైన మార్పులు సాధ్యం**

**ప్రొ:కాశీం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలే ఈ దేశంలోని బలహీన వర్గాలకు బలమైన ఆయుధాలని, వాటి ద్వారానే సమసమానత్వం సాధ్యమని, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని గడియారం చౌరస్తాలో పూలే, అంబేద్కర్ జన జాతర బహిరంగ సభ నిర్వహించారు. పోలే అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి సభ ప్రారంభించారు. ఈ సభకు స్వాగతోపన్యాసం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున చేయగా, జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించారు.



ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ..200 సంవత్సరాల క్రితం పుట్టిన మహాత్మ జ్యోతిరావు పూలే అర్థం చేసుకున్నది ఏమిటంటే ఈ దేశంలో ఒక కులం ఏర్పడి ఉన్నది. ఈ దేశంలో బ్రాహ్మణీయ అధిపత్య వర్గాలు అంతరాలు సృష్టిస్తూ లబ్ధి పొందుతున్నారని, ఈ వ్యవస్థను అర్థం చేసుకోలేనంత కాలం మనం మనుగడ సాధించలేమన్నారు. అంబేద్కర్, పూలే అనే మహనీయులు ఈ దేశ చరిత్రలో నిలిచిపోయారంటే వారు అభ్యసించిన విద్య మాత్రమేనని దాని ద్వారానే సమూలమైన మార్పులు సృష్టించబడతాయని నిరూపించారని వారన్నారు.
విద్య లేకపోతే వివేకం లేదు వివేకం లేకపోతే చైతన్యం లేదు ఇవన్ని లేకపోవడంతోనే ఈ దేశంలో దళిత బహుజన వర్గాల



పరిస్థితి దీనంగా ఉందని,విద్యను చైతన్యాన్ని పెంపొందించడం ద్వారా ఆ వైపు గా పోరాటం చేసినప్పుడే ఈ దేశంలో బలహీన వర్గాలకు హక్కులు దక్కుతాయని వారన్నారు. ఆ వైపుగా మహాత్మ జ్యోతిరావు పూలే తన సహచరి సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించి, వారు పొందిన జ్ఞానాన్ని సమాజానికి అందించాలనే




ఉద్దేశంతో అనేక అవమానాలు, అనేక ఆటంకాలను ఎదుర్కొని అదరక, బెదరక ముందుకు సాగారు. ఈ దేశంలో దళిత బహుజన వర్గాలు పనిచేసుకుంటూనే పనితో పాటు విద్యను నేర్చుకొవాలని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యను క్రింది వర్గాలకు అందకుండా నేడున్న ప్రభుత్వాలు అంతరాలు సృష్టిస్తున్నాయని వారన్నారు. నేడు దేశంలో దళిత బహుజన వర్గాలు ఉన్నత విద్యను చదువుతున్న శాతం కేవలం 8% మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మూస దోరణిలో ఉందని, మొత్తంగా మను ధర్మ శాస్త్రాన్ని మనువాదాన్ని పాఠ్యాంశాలుగా చేర్చడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుంధన్నారు. మొత్తంగా చైతన్యవంతమైన సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకపోయే ప్రయత్నం చేస్తుందన్నారు. విద్య వివేకం ఇవ్వాలని,విద్య చైతన్యం ఇవ్వాలని పూల అంబేద్కర్ కోరుకున్నారు. ఇప్పుడున్న పాలకులు మాత్రం మూఢనమ్మకాలను ఆ శాస్త్రీయమైన అంశాలను చొప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పూలే జీవిత చరిత్రను అంబెద్కర్ జీవిత చరిత్రను భగత్ సింగ్ జీవిత చరిత్రను చివరికి పూలే సినిమాను కూడా భరించడానికి పాలకులు సిద్ధంగా లేరన్నారు. దోపిడీకి పీడనలకు వ్యతిరేకమైన అనేక అంశాలను తొలగించుకుంటూ ఈ పాలకులు వస్తున్నారన్నారు. కాశ్మీర్ ఫైల్స్, రజాకార్ ఫైల్స్ వంటి సినిమాలు తీసి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సినిమా వస్తే సెన్సార్ చేసి విడుదల చేయమంటున్నారు ఇది ఎక్కడి న్యాయం అంటున్నామని వారన్నారు. వివక్షతులు రూపుమాపాలన్న సమానత్వం నెలకొల్పపడాలన్న పోరాటం తప్ప మరొక మార్గం లేదన్నారు.

**పూలే అంబేడ్కర్ భావజాలమే బడుగులకు మార్గం**

**స్కైలాబ్ బాబు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మతోన్మాద శక్తులు ఈ దేశంలో మనువాదాన్ని అడ్డం పెట్టుకొని పేట్రేగి పోతున్నాయని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. ఈ దేశంలో బిజెపి పార్టీ వివక్షతలను పెంచి పోషిస్తుందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. జ్యోతిరావు పూలే పురుషులతోపాటు మహిళలను సమానంగా చూడాలని సమసమానత్వాన్ని నెలకొల్పాలని ఆకాంక్షిస్తే, బిజెపి ప్రజాప్రతినిధులే ఈ దేశంలోని మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారిలో ముందంజలో ఉన్నారన్నారు. పూలే అంబేద్కర్ ఆలోచనలను కనుమరుగు చేయడానికి బిజెపి పార్టీ ప్రయత్నం చేస్తుందన్నారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ,సమానమైన హక్కుల గురించి మాట్లాడడం బిజెపికి గిట్టడం లేదన్నారు. మనువాదాన్ని అణువణువున బిజెపి పార్టీ అమలు చేస్తుందన్నారు. అప్రమత్తంగా ఉంటూ ఉద్యమాలను నిర్మిస్తూ పూలే అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో కెవిపిఎస్ కొనసాగుతుందని అన్నారు.
ఏపూరి సోమన్న మహనీయుల ఆలోచన విధానాలను ఆటపాట మాట రూపంలో వ్యక్తీకరించారు. ఈ దేశంలో జ్ఞానం అందుకొని మన బలాన్ని పెంచుకొని ప్రజల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, అనిత మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యాపకురాలు అనిత హాజరై ప్రసంగించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## మే 20 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, మే 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యం డి సలీమ్ పిలుపునిచ్చారు.
సోమవారం పద్మ నగర్ లో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ, పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు, కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని





నిర్ణయించాయని, వాటిని నల్గొండ జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ప్రపంచ కార్మిక దినోత్సవ మేడి సందర్భంగా వాడ వాడల ఘనంగా ఎర్రజెండాలు ఎగరవేయాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలి లు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నది, రిజిస్ట్రేషన్ చేసిన కార్మిక సంఘాలు రద్దు చేసేందుకు బలితెగించిందని విమర్శించారు. ఉమ్మడి భేరసాలలో హక్కులను తొలగించి, వాటిని బిఎన్ఎస్ చట్టం ద్వారా నాన్ బేలబుల్ కేసులుగా మార్చడం 10 స్థలాల వద్ద గేటు మీటింగులు కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటిని తుంగలో తొక్కుతున్నారని అన్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం, కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం, స్కీం వర్కర్లను కార్మికులను గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారని అన్నారు. కార్మికుల సమ్మె ను నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడు ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు ఆవుట రవీందర్, యూనియన్ కార్యదర్శి సూరపల్లి భద్రయ్య ,చంద్రకళ ,గిరిబాబు, మిరియాల శ్రీవాణి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను సోమవారం ఆర్డిఓ శేఖర్ రెడ్డి సందర్శించి అకాల వర్షానికి తడిసిన ధాన్యమును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు రైస్ మిల్లులకు తరలింపు వివరాలను ఆర్డిఓ తెలుసుకున్నారు. రైతులతో, ధాన్యం కొనుగోలు దారులతో ఆర్డిఓ మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ధాన్యం కొనుగోలులో ఉన్న పలు సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఒక రైస్ మిల్లుకు ఏడు ఎనిమిది సెంటర్లు ఉండడం వల్ల లారీలలో వచ్చిన ధాన్యం దిగుమతి చేసుకోవడానికి రెండు రోజులకు పైగా పడుతుందని, అలా కాకుండా పోచంపల్లిలోని రైస్ మిల్ కు కూడా కొన్ని సెంటర్లను కేటాయించడం వల్ల ధాన్యం దిగుమతి వేగంగా జరిగే ఆకాశం ఉందన్నారు. రైస్ మిల్లుల యజమానులు కూడా హమాలీల సంఖ్యను పెంచుకోవాలని, పెద్ద సెంటర్ కు మూడిల్లారీ లను చిన్న సెంటర్ కు రెండు లారీలను పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ దామోదర్ రెడ్డి కోరారు. మార్కెట్ యార్డ్ లో సీసీ ఉండడం వల్ల చిన్న వర్షానికి కూడా ధాన్యం తడుస్తుందన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. ఆర్ఐ కొప్పుల సుధాకర్ రావు, సింగిల్ విండో కార్యదర్శి వై రమేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి సేఫ్టీ బహుమతులు అందుకున్న దివిస్ ఉద్యోగులు

**చౌటుప్పల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
జాతీయ భద్రతా దినోత్సవం, హెల్త్ ఎట్ వర్క్ 2025ను పురస్కరించుకొని నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సోమవారం




ఏర్పాటు చేసిన సేఫ్టీ కాంపిటీషన్స్‌లో చౌటుప్పల్‌లోని దివిస్ లాబరేటరీస్ ఉద్యోగులు రాష్ట్రస్థాయి బహుమతులను గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో సేఫ్టీ డ్రాయింగ్స్ లో మొదటి బహుమతి, సేఫ్టీ పోయెమ్స్ లో రెండవ బహుమతిని దివిస్ ఉద్యోగులు గెలుచుకొని ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులను, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫ్యాక్టరీస్ డైరెక్టర్ బి రాజగోపాల్ రావు, ఫ్యాక్టరీస్ జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ వై.మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో బహుమతులను గెలుచుకున్న ఉద్యోగులను దివిస్ పరిశ్రమ యాజమాన్యం, పరిశ్రమ ఉన్నతాధికారులు అభినందించారు.

## 3న కమర్షియల్ దుకాణాలకు బహిరంగ వేలం

**మోత్కూరు, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, ముందు భాగంలో గల (10) కమర్షియల్ దుకాణాలకు మే 3న వేలం వేస్తున్నట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు మహమ్మద్ సమీరుద్దీన్ , పన్నాల శ్రీనివాస్ రెడ్డి సోమవారం విలేఖరులకు తెలిపారు. ఈ దుకాణాలకు




సంవత్సరానికి రిజర్వేషన్ ఆధారంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీ ( 2) ఎస్టి (1) బీసీ (3) జనరల్ (4) కేటగిరి క్రింద అద్దెకు ఇచ్చుటకు తేది: 03.05.2025 శనివారం నాడు 11.00 గంటలకు బహిరంగ వేలం కొరకు టెండర్ల దరఖాస్తు ఫారములను కొరకు తేది: 1.05.2025 సాయంత్రం వరకు మార్కెట్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని ఆసక్తి కల్గిన వ్యాపారులు, ప్రజలు ఈ.ఎం.డి. రూ. 10,000/- బ్రాండ్ డ్రాఫ్ట్ కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ, మోత్కూరు గారి పేరిట తీసి దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. 03.05.2025 న ఉదయం 11.00 గంటల అద్దె బహిరంగ వేలం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్కెటింగ్ శాఖ వరంగల్ ఆద్వర్యంలో నిర్వహిస్తామని స్థానిక ప్రజలు, వ్యాపారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం కోరారు.



# ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయి
- పాలకుల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి
- సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్





**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేది ప్రజలను పోరాటాలలో పాల్గొనేలా చైతన్యం చేసేది ఒక్క ఎర్రజెండా తప్ప ఇతర పార్టీలు కాదని సిపిఎం మాజీ ఎమ్మెల్సీ, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం భువన గిరి సుందరయ్య భవనం నుండి వందలాది మందితో ప్రారంభమైన ప్రజా సమస్యల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ

గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి అందరు గమనించారు. అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు రావాల్సిన వాటాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయి పేద ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాధత్వం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని, దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని, పహల్గామాలో జరిగిన దాడి కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగానికి సంబంధించిన నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న ఇచ్చిన హామీలను మర్చిపోయి పరిపాలనను కొనసాగిస్తున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు. గ్రామాలలో అనేకమంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న ఇప్పటివరకు మంజూరు చేసి ఇచ్చిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే చిన్న నీటి ప్రాజెక్టులకు బస్వాపూర్ రిజర్వాయర్, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, గంధమల్ల, శివన్నగూడెం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం ద్వారా సాగునీరు అందుతుందని. ప్రజలకు మెరుగైన వైద్యం జిల్లాలో కరువైందని జిల్లా కేంద్రం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక అందుబాటులో ఉన్న ఎయిమ్స్ పూర్తిస్థాయి వైద్యం అందక గాంధీ ఉస్మానియా లాంటి ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉందని, అదేవిధంగా వరి పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు నష్టాల బారిన పడ్డారని వారికి నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించిన వారికి కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం, ఎండి పాషా, బొల్లు యాదగిరి, గంగదేవి సైదులు,మద్దెల రాజయ్య, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, కోట రామచంద్రారెడ్డి, రాగీరు కిష్టయ్య, బల్గురి అంజయ్య, గోశిక కరుణాకర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, దొంతగాని పెద్దలు, ధోనురి నర్సిరెడ్డి, మంగ నరసింహులు, కళ్ళెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు దూపటీ వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, గాడి శ్రీనివాస్, పోతరాజు జహంగీర్, ర్యకాల శ్రీశైలం, కొల్లూరి ఆంజనేయులు, మునుకుంట్ల లెనిన్, దుబ్బాక జగన్, ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పల్లె మధుకృష్ణ, వడ్డేబోయిన వెంకటేష్, కవిడే సురేష్, వనం రాజు, లావుడియా రాజు, గంటెపాక శివ తదితరులు పాల్గొన్నారు.





## ఉగ్రదాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ చౌటుప్పల్‌లో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారిపై కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మతం మత్తులో పహల్ గామ్‌లో 26 మంది టూరిస్ట్ లను చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు.

ఇటువంటి చర్యలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎండి హన్ను, బత్తుల విప్లవ్, సందగళ్ళ సతీష్, బొడిగె బాలకృష్ణ, మొగుదాల రమేష్, దేప రాజు, బోయ దేవేందర్, గౌస్ ఖాన్, ఉడుగు శ్రీనివాస్, ఉడుగు రమేష్, బాబా షరీఫ్, సుర్వి నరసింహ, పస్తం గంగా రాములు, ఎండి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# హమాలి కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత వెల్ఫేర్ బోర్డు అమలు కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

### మేడే జెండా ఆవిష్కరణలు ర్యాలీలు-సభలు విజయవంతం చేయాలి

### ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి



**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 28 (వార్తా వేదిక సూర్య):**
మేడే అమరవీరుల స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా కార్మికులు పని ప్రదేశాలలో, అడ్డాలలో మేడే జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు, సభలు ఘనంగా నిర్వహించాలని, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.

సోమవారం ఎస్ఎల్బీసీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎగుమతి దిగుమతి అమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో హామాలి కార్మికుల సంక్షేమం సామాజిక భద్రత వెల్ఫేర్ బోర్డు సాధన



కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది వివిధ విభాగాలలో హామాలి కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. వీరికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హామాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, దీనికోసం

హమాలి కార్మికులందరు ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు యాజమాన్యాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని, ఈ లేబర్ కోడులు కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తాయని, ఈ కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం మే 20వ తేదీన దేశంలో ఉన్న 11 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు జాతీయ సార్వత్రిక సమ్మెలో హామాలి కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేసే హామాలి కార్మికులకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే హమాలీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం క్వింటా కు 60 రూపాయలు ఇవ్వాలని , జిల్లా వ్యాప్తంగా ఒకే రేటు అమలు చేయాలని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన హమాలి రేట్ల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇల్లు లేని హామాలి కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. హామాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కార కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, యూనియన్ అధ్యక్షులు రుద్రాక్షి శ్రీకాంత్, కార్యదర్శి కొత్త రాజు, మేస్త్రీలు దొండ నగేష్, కొత్త నాగయ్య ,కొత్త రవి, వజ్జ పరమేష్, రామచంద్రు, మాధవ్, వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.



# హిట్ 3 సూపర్ డూపర్ హిట్ అవుతుంది

**- దర్శక ధీరుడు రాజమౌళి**

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. HIT: ది 3rd కేస్. మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. నాని చాలా బాగా మాట్లాడి చాలా ఎమోషనల్ చేసేసాడు. థాంక్యూ నాని. ఇండస్ట్రీలో మేమంతా ప్రశాంతిని హిట్ మిషన్ అని పిలుస్తుంటాము. తను 100% సక్సెస్‌ఫుల్ సినిమాలు తీసిన ప్రొడ్యూసర్. ఐదో సినిమాగా వస్తున్న హిట్ 3 మే 1 నా కంటిన్యూస్ అదే సక్సెస్ ట్రాక్ లోకి వెళ్తుందని నాకు గట్టి నమ్మకం. మొన్న హిట్ త్రీ ఇంటర్వ్యూ చూస్తున్నాను. సినిమాకి సంబంధించి ఏదైనా విషయం బయటికి లీక్ అయినప్పుడు చాలా కోపం వస్తుంది. కానీ శైలేస్ చాలా కూల్ గా సెటిల్ గా మాట్లాడిన విధానం నాకు చాలా ఆకట్టుకుంది. తనపై గౌరవం ఏర్పడింది. చాలామంది ఫ్రాంచైజీలు క్రియేట్ చేస్తారు. కానీ అవి ఎంతకాలం ఉంటాయో తెలియదు. కానీ శైలేష్ హిట్ ఫస్ట్ కేసు అని క్రియేట్ చేసిన వెంటనే తర్వాత సెకండ్ కేస్ థర్డ్ కేస్ అనంతంగా ఉంటాయి కదా ఆటోమేటిక్‌గా థాట్ వస్తుంది. తనకున్న ఆలోచనలు ఏడే కావచ్చు. కానీ హిట్ ఫ్రాంచేజీ అంతకంటే ఎక్కువగా కొనసాగుతుందని నమ్ముతున్నాను. నాని ఏ సినిమా చేసిన హిట్ అని తెలుస్తుంది. తన్నుంచి ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేస్తున్నా. నాని నేను ఎక్స్పెక్ట్ చేసిందని కంటే చాలా ముందుకు వెళ్లిపోయాడు. అయితే ఆశ తీరదు. నాని ఇంకా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్ ని క్రియేట్ చేస్తున్నాయి. మే1 ఓన్లీ ఇన్ థియేటర్స్. ఆప్ కీ బార్ అర్జున్ సర్కార్. థాంక్యూ వెరీ మచ్'అన్నారు.

నాని మాట్లాడుతూ.. రాజమౌళితో నాకు ఒక సెంటిమెంట్ ఉండేది. మేము ప్రతి కొత్త సినిమాని ప్రసాద్ ఐమాక్స్ లో చూసేవాళ్ళం. సినిమా రిజల్ట్, సినిమా ఎలా ఉందని ఆయన అడిగే తెలుసుకునేవాడిని, కానీ ఇప్పుడు అటువైపు వెళ్ళటం లేదు. మే1న ఆయనకి ఏ పనులు ఉన్నా సరే.. ఒకవేళ ఆయనకి ట్రావెల్ ఉంటే ఆయన పాస్ పోర్ట్ నేను లాగేసుకుంటా (నవ్వుతూ) మీరు సినిమా చూసి మళ్లీ ఆ ఎనర్జీ ఇవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమాని ఆయన ఎంజాయ్ చేస్తారని నమ్మకం నాకుంది. రాజమౌళి గారికి నేను కూడా ఒక ఫ్యామిలీ మెంబర్ అని ఫీల్ అయినట్టుగా చేసిన ఆయన ఫ్యామిలీ అందరికీ థాంక్యూ. సినిమా డిక్షనరీ లోకి వెళ్లిపోయిన ఒక పేరు ఎస్ఎస్ రాజమౌళి. సినిమాల్లో ఏదైనా ఒక రిఫరెన్స్ పాయింట్ మాట్లాడుకున్నప్పుడు రాజమౌళి సీన్‌లా ఉండాలి అని మాట్లాడుకుంటాం. అలాంటి ఒక సీక్వెన్స్ హిట్ 3లో వుంది. విశ్వక్‌సేన్, అశేష్ హిట్ వెర్స్‌కి పిల్లర్స్. వాళ్లు బిల్డ్ చేసినది నెక్స్ట్ లెవెల్ కి తీసుకువెళ్తున్నాం. ఈ ఫంక్షన్‌కి వాళ్ళు కూడా రావడం ఒక ఫ్యామిలీ ఫంక్షన్ అన్న ఫీలింగ్ ఇచ్చింది.శైలేష్ స్ట్రెంత్ నాకు తెలుసు. తనలో ఉన్న స్ట్రెంత్‌ని తను ఇంకా పూర్తిగా ఎక్స్‌ప్లోర్ చేశాడని నేను అనుకోవట్లేదు. తన స్ట్రెంత్ తాలూక ట్రైలర్ ని మే1న చూడబోతున్నారు.



# ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్‌లో పగలబడి నవ్వుతూ ఎంజాయ్ చేసే సింగిల్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ మరియు ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈరోజు ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ట్రైలర్ ఒక హ్యూమరస్ నోట్ తో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు ఒక అమ్మాయి మనసుని గెలుచుకోవడానికి మూడు గోల్డెన్ టిప్స్ ఇస్తాడు. అమ్మాయిలు " గుడ్ బాయ్స్ " ని ఇష్టపడతారని చెబుతాడు. తరువాత "బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్" వస్తుంది. చివరగా, టిప్ నంబర్ త్రీ "మాస్ వాయిస్" కస్సింగ్ వర్డ్స్ , ఆల్ఫా మేల్ డామినెన్స్. శ్రీవిష్ణు పూర్వ (కేతిక శర్మ) అనే అమ్మాయిని ఇష్టపడినప్పుడు, మరొక అమ్మాయి హరిణి (ఇవానా) అతనిపై ప్రేమ చూపిస్తుంది, ఇది ట్రై యాంగిల్ లవ్ స్టోరీ కి స్టేజ్ ని సెట్ చేస్తోంది. ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ... సీరియస్, ఎమోషనల్ లవ్ స్టోరీ గా తీసిన తండేల్ చాలా అద్భుతమైన విజయం సాధించింది. ఆ సినిమా జరుగుతున్నప్పుడే సరదాగా నవ్వుకునే ఒక కథ చేయాలని విద్యాకి చెప్పాను. అప్పుడు భాను రియాజ్ 'సింగిల్' కథని తీసుకొచ్చారు. డైరెక్టర్ కార్తీక్ ఈ కథ చెప్తున్నా రెండు గంటల పాటు నేను కిందపడి పగలబడి నవ్వుతూనే ఉన్నాను. అంతా అద్భుతంగా చెప్పారు. ఈ సినిమాలో శ్రీ విష్ణు వెన్నెల కిషోర్ కనిపించినప్పుడు నవ్వులు మామూలుగా ఉండవు.

ఈ సినిమా సమ్మర్‌కే రిలీజ్ చేద్దామని అనుకున్నాం. ఇది సమ్మర్‌కి యాప్ట్ అయ్యే సినిమా. ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే సినిమా. మే9న అందరూ సినిమాని చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. విశాల్ చంద్రశేఖర్ చాలా తక్కువ సినిమాలు మ్యూజిక్ చేస్తారు. ఆయన ఈ సినిమాని ఒప్పుకొని చేయడం చాలా ఆనందంగా ఉంది. అటామిక్ బాంబు పేలిన కూడా బ్రతకగలిగే రెజిలియన్స్ ఉన్న జీవి కాక్రోచ్.ఆ రెజిలియన్స్ క్వాలిటీ గురించి చెప్పడానికే అలా డైలాగ్ వాడడం జరిగింది కానీ దాన్ని అపార్థం చేసుకోకూడదని కోరుతున్నాను.



## 'టిఎస్ఆర్ మూవీ మేకర్స్' ప్రొడక్షన్ నెంబర్ 3: మొదటి షెడ్యూల్ ప్రారంభం

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ప్రొడక్షన్ నెంబర్ 3, ప్రేమ మరియు కుటుంబ బంధాలను అద్భుతంగా ఆవిష్కరించే ఒక హృదయస్పర్శి చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తుండగా, దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. హరికృష్ణ హీరోగా, భవ్య శ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, ప్రేక్షకులకు భావోద్వేగపు అనుభవాన్ని అందించనుంది.ఈ చిత్రం ప్రేమ, త్యాగం, మరియు కుటుంబ విలువల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతోంది. హరికృష్ణ మరియు భవ్య శ్రీ మధ్య సహజమైన కెమిస్ట్రీ, కథలోని భావోద్వేగాలను మరింత లోతుగా చూపిస్తుందని భావిస్తున్నారు.

విపిన్ వి. రాజ్ సినిమాటోగ్రఫీ దృశ్యాలు, గౌతమ్ రవిరామ్ సంగీతం, విజయ్ కందుకూరి సంభాషణలు పాత్రల భావాలను సహజంగా ఆవిష్కరించేలా ఉంటాయట. ఈ సినిమా కేవలం ప్రేమకథ మాత్రమే కాక, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, వారి సవాళ్లు, మరియు విజయాలను కూడా హృదయానికి హత్తుకునేలా చిత్రీకరించబడుతుంది. దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి కథనంలో సమతుల్యతను పాటిస్తూ, ప్రేమ మరియు కుటుంబ జోనర్‌లను సమర్థవంతంగా మేళవించారు.

# అమెరికా నుంచి భారీ ప్రమోషన్స్‌లో 'కన్నప్ప'

హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం నుంచి రిలీజయిన పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్టు ఇటీవల ప్రకటించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, మధుబాల.. వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో నటించారు. జూన్ 27 న కన్నప్ప సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో విష్ణు మంచు కన్నప్ప మూవ్‌మెంట్ ని మే 8 నుంచి అమెరికాలో మొదలుపెట్టనున్నారు. గ్రాండ్ గా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్ ని చేయనున్నారు. ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ చిత్రం కన్నప్ప రిలీజ్ కి ముందే ప్రపంచవ్యాప్తంగా సరికొత్త చరిత్ర సృష్టించనుంది.


అమెరికాలోని న్యూ జెర్సీలో కన్నప్ప రోడ్ షోతో మొదలుపెట్టి ఆ తర్వాత డల్లాస్, లాస్ ఏంజిల్స్ లో భారీ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో సినిమాలోని ఎక్స్‌క్లూజివ్ ఫుటేజ్, మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ వర్కింగ్ విజువల్స్ కొంతమంది సెలెక్టెడ్ ఆడియన్స్ కి చూపించనున్నారు. కన్నప్ప సినిమాని ఇండియాతో పాటు అమెరికాలో కూడా భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు విష్ణు మంచు.





# బెంజ్ టు లోకల్ ట్రైన్ నా ప్రయాణం

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కూతురుగా సినీ రంగ ప్రవేశం చేసిన శృతిహాసన్ అనేక హిట్ చిత్రాల్లో నటించి గోల్డెన్ లెగ్ అనిపించుకున్నారు. ఇందుకు ఆమె నటించిన చిత్రాలే ఉదాహరణ. ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్ మరో సూపర్ స్టార్ నాగార్జున కాంబోలో తెరకెక్కుతున్న 'కూలి' లో చేస్తుంది. రీసెంట్ గా శృతి హాసన్ ఒక ఇంటర్వ్యూలో తన పర్సనల్ విషయాలని ప్రేక్షకులతో పంచుకుంది. ఆమె మాట్లాడుతు నేను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా లైఫ్ లో ఏం జరిగిందో ఎవరకి తెలియదు. అమ్మ,నాన్న నా చిన్నతనంలోనే విడాకులు తీసుకోవడంతో అమ్మతో కలిసి చెన్నై నుంచి ముంబై కి వచ్చేసాను చెన్నైలో ఉన్నప్పుడు మెర్సిడెజ్ బెంజ్ కారులో తిరిగిన నేను, ముంబై లోకల్ ట్రైన్స్ లో ప్రయాణించాను. ఆ విధంగా చిన్నతనంలోనే రెండు రకాల జీవితాలు చూసాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతోనే ఎక్కువగా ఉంటు నాకంటు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మ విశ్వాసంతో లైఫ్ ని కొనసాగిస్తున్నాను. విదేశాల్లో సంగీతం కూడా నేర్చుకున్నానని చెప్పుకొచ్చింది.



# రాజమౌళి విడుదల చేసిన 'ముత్తయ్య' ట్రైలర్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. హేమంత్ కుమార్ సిఆర్ అసోసియేట్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. మే 1వ తేదీ నుంచి 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వస్తోంది. స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు.

ముత్తయ్య మూవీ ట్రైలర్ తన మనసును కదిలించిందని ఈ సందర్భంగా రాజమౌళి అభినందించారు. మూవీ టీమ్ కు ఆయన తన బెస్ట్ విశెస్ అందించారు."ముత్తయ్య" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - నటుడు కావాలనేది 60 ఏళ్ల ముత్తయ్య కల. తమ ఊరైన చెన్నూరుకు ఏ సినిమా షూటింగ్ వాళ్లు వచ్చినా తనకో క్యారెక్టర్ ఇమ్మని అడుగుతుంటాడు. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ చేస్తాడు. నాటకాల్లో బాగా డైలాగ్స్ చెప్పే ముత్తయ్యకు మంచి నటన ప్రతిభ ఉంటుంది. కానీ సినిమా నటుడు కావాలంటే అంత సులువు కాదు. అతని కల నెరవేర్చుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్నేహితులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రోత్సాహం అందదు. ఇలాంటి పరిస్థితులన్నీ తట్టుకుని ముత్తయ్య నటుడు కాగలిగాడా, ఏదో ఒక రోజు ఊరి ప్రజలకు తను నటించిన సినిమా పెద్ద తెరపై చూపించాలనే కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేది ట్రైలర్ లో హార్ట్ టచింగ్ గా చూపించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com